ముగిసిన పోలింగ్..ఓటు వేసిన ప్రముఖులు

తగ్గిన పోలింగ్ శాతం..

అబిడ్స్, మెహిదీపట్నం, సుల్తాన్‌బజార్, తెలుగు యూనివర్శిటీ, మే 13 : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని గోషామహల్, కార్వాన్ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికలు ముగిశాయి. హైదరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్, బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత, మజ్లిస్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీలతో పాటు ఆయా పార్టీల నాయకులు ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ 49 శాతం జరిగినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఈవీఎంలను కోఠిలోని స్ట్రాంగ్‌రూంకు తరలించారు.

కార్వాన్ నియోజకవర్గంలో..

ఉదయం7 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 45 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల అనంతరం ఈవీఎంలను మాసాబ్‌ట్యాంక్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు తరలించారు.

నాంపల్లి సెగ్మెంట్‌లో..

ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 37.30 శాతం పోలింగ్ నమోదుకాగా చివరి గంటలో 46 శాతానికి చేరుకునట్లు అధికారులు తెలిపారు.

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కేంద్రంలో ఓటు వేసిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు వి. శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

గోల్నాకలోని బూత్ నంబర్ 175లో కుటుంబ సమేతంగా ఓటు వేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇంద్రప్రస్థ కాలనీలో ఓటు వేసిన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.మార్త రమేశ్

చిక్కడపల్లి, మే 13 : ఎంపీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలోని పోలింగ్ కేంద్రం – 2లో సోమవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఓటు వేశారు. పార్టీ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్, ముఠా నరేశ్ ఉన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి తన తల్లి వి.లింగమ్మ, భార్య వి. సమతారెడ్డి , కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అశోక్‌నగర్ కల్చరల్ అసోసియేషన్ భవనంలోని పోలింగ్ కేంద్రంలో పోలీస్ హౌసింగ్ సొసైటీ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా ఓటు వేశారు.

అంబర్‌పేట : నియోజకవర్గంలోని డివిజన్ల పరిధిలో ఉన్న పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ సరళిని బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీజేపీ ఎంపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కుటుంబ సమేతంగా గోల్నాకలోని సెయింట్ పాల్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కిషన్‌రెడ్డి బర్కత్‌పురలోని దీక్షా మోడల్ స్కూల్‌లో కుటుంబ సమేతంగా తన ఓటు వేశారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు కన్నె ఉమారమేశ్‌యాదవ్, వై.అమృత, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, ఈ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మవెంకటరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి కూడా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

అబిడ్స్ : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం దంపతులు

ఓటు వేసిన బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి

అంబర్‌పేట : ఓటుహక్కు వినియోగించుకున్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి

ఓటు హక్కు వినియోగించుకున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

బోయిగూడలో ఓటు వేసిన మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్

ఓటు వేసిన కార్పొరేటర్ ఈ.విజయ్‌కుమార్‌గౌడ్

ఓటు హక్కును వినియోగించుకున్న నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్

రహీంపురాలో ఓటు వేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

అబిడ్స్ : ఓటువేసిన నందకిశోర్‌వ్యాస్ బిలాల్

అబిడ్స్ : ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే ప్రేంసింగ్ రాథోడ్

కాచిగూడ : బర్కత్‌పుర దీక్ష మోడల్ హైస్కూల్‌లో ఓటు వేసిన బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి దంపతులు

ఓటు వేసిన కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ దంపతులు

అహ్మద్‌నగర్‌లో ఓటు వేయడానికి తండ్రితో వస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్

టోలిచౌకిలో ఓటు వేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్

ఓటు హక్కును వినియోగించు మాజీ ఎమ్మెల్యే ప్రసూన

ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ ముఖేశ్ సింగ్, తదితరులు

ఓటు హక్కును వినియోగించుకున్న 94 ఏండ్ల వృద్ధుడు బద్దుల సత్యనారాయణ యాదవ్

డీడీ కాలనీ వాసులతో కలిసి ఓటు వేసిన బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు

ఓటు వేసిన రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, కన్వీనర్ గుజ్జ కృష్ణ



నవోదయ కాలనీలోని పోలింగ్ కేంద్రంలో ఓట్లను నమోదు చేసుకుంటున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు

గౌలిగూడలో.. జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్

కార్వాన్ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. హైదరాబాద్ పార్లమెంట్ నుంచి 31 మంది అభ్యర్థులు బరిలో ఉండగా ప్రధానంగా ఎంఐఎం, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్యే పోటీ నెలకొన్నది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు సాగింది. కార్వాన్ నియోజకవర్గం పరిధిలో మొత్తంగా 48.68శాతం ఓటింగ్ నమోదయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. – కార్వాన్, మే13

నాంపల్లిలో పద్మారావుగౌడ్ పర్యటన

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు, మాజీ మంత్రి మహమూద్ అలీతో కలిసి సోమవారం సాయంత్రం నాంపల్లి నియోజకవర్గం అహ్మద్‌నగర్ డివిజన్‌లో పర్యటించారు. శ్రీరాంనగర్ తులసి స్కూల్ పోలింగ్ సెంటర్ వద్ద నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్‌తో కలిసి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. జకీఉల్లా, మమత శ్రీశైలం గౌడ్, అనంతరాములు గౌడ్ పోలింగ్ వివరాలు తెలిపారు. – మెహిదీపట్నం

ముషీరాబాద్‌లో ఎన్నికలు ప్రశాంతం

- తగ్గిన ఓటింగ్
- 42.48 శాతం నమోదు

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అభ్యర్థి పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్/ కవాడిగూడ, మే 13 : నియోజక వర్గంలోని 274 పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బందోబస్తు నడుమ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం ఓటర్లు 3లక్షల 7వేల 556 మందికి ఓటర్లు ఉండగా దాదాపు లక్షా 26 వేల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. కొన్ని పోలింగ్ కేంద్రాలు ఉదయం 10, 11 గంటల ప్రాంతాల్లో ఓటర్లు రాక బోసిపోయాయి. ఈ సారి 42.48 శాతం ఓటింగ్ నమోదైంది. గత పార్లమెంటు ఎన్నికల్లో 53 శాతం ఓటింగ్ నమోదు కాగా ఈ సారి 10 శాతం ఓటింగ్ తక్కువ నమోదైంది. ఉదయం 9 గంటలకు 7 శాతం, 11 గంటలకు 15 శాతం మధ్యాహ్నం 1 గంటకు 30.53 శాతం ఓటింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3 గంటలకు 34.58 శాతం ఓటింగ్ నమోదు కాగా సాయంత్రం 6 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ముగిసే సమయానికి 42.48 శాతం ఓటింగ్ నమోదైంది. రాంనగర్‌లో జేవీ హైస్కూల్ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, గాంధీనగర్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, చిక్కడపల్లిలో బీజేపీ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్లు ఎం.సుప్రియా నవీన్ గౌడ్, రవి చారి, రచనశ్రీ, పావని వినయ్‌కుమార్, సునీతా గౌడ్, మాజీ కార్పొటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల భాగ్యలక్ష్మీ హరిబాబు యాదవ్, ముఠా పద్మ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వీల్ చైర్‌పై ఓటేయడానికి వచ్చిన వృద్ధుడు

భోలక్‌పూర్ పోలింగ్ కేంద్రం సందర్శనకు వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్

దోమలగూడలోని అడ్వకేట్ కాలనీలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ కుటుంబ సభ్యులు

అంబర్‌పేటలో పోలింగ్ సరళిని పరిశీలించిన పద్మారావు

బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్ సభ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డితో కలిసి డీడీ కాలనీలోని హోటల్ మేనేజ్ మెంట్ కళాశాలలో జరుగుతున్న పోలింగ్‌ను గమనించారు.

– అంబర్‌పేట, మే 13

పాతనగరంలో పోలింగ్ సరళిపై సీపీ ఆరా..

హుస్సేనిఅలంలో పోలింగ్ సరళిపై ఆరా తీసుకున్న నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి

చార్మినార్,మే 13 : సున్నిత ప్రాంతాల్లో కొనసాగుతున్న పోలింగ్ సరళిని నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మధ్యాహ్న సమయంలో అకస్మికంగా తనిఖీ చేశారు. హుస్సేనిఅలంలోని ఓ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిపై అక్కడి సిబ్బందితో ఆరా తీశారు. చార్మినార్ – 38 , చాంద్రాయణగుట్ట – 38.24, బహదూర్‌పుర – 34.19, యాకుత్‌పుర – 41.30 శాతం గా నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

పాతనగరంలో..

లోక్‌సభ ఎన్నికలు సోమవారం పాతనగరంలో ప్రశాంతంగా ముగిశాయి. చాంద్రాయణగుట్ట, చార్మినార్, బహదూర్‌పుర, యాకుత్‌పుర నియోజకవర్గాల్లో ఎన్నికలు ముగియడంతో అధికారులు ఊపిరి తీసుకున్నారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద మధ్యాహ్నం రిగ్గింగ్ జరుగుతుందని సమాచారం అందుకున్న పోలీస్ ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించారు. పూల్‌బాగ్, భవానీనగర్, పురానాపూల్, ఘాన్సీబజార్, సుల్తాన్‌షాహీల్లోని కేంద్రాలపై పోలీస్ అధికారులు సమాచారం సేకరిస్తూ చర్యలు తీసుకున్నారు.

గాంధీనగర్ డివిజన్‌లో ఓటు వేసిన ప్రముఖ వ్యాపారవేత్త పొటేల్ అఖిల్ యాదవ్ దంపతులు

కుటుంబ సభ్యులతో ఓటు వేశారు..

కాచిగూడ : ఓటు వేసిన వీహెచ్‌పీ ధర్మ ప్రసారసంపర్క్ ప్రముఖ్ రాపర్తి రవికుమార్ కుటుంబ సభ్యులు

సుల్తాన్‌బజార్ : ఓటు వేసిన టీఎన్జీవో హైదరా బాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ దంపతులు

చిక్కడపల్లి : ఓటు వేసిన కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ దంపతులు

ఓటు వేయడానికి వృద్ధురాలుకు సహాయం చేస్తున్న చిక్కడపల్లి సీఐ సీతయ్య – చిక్కడపల్లి

ఓటువేసిన టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ రావు

మహిళా ప్రముఖులకు పురస్కారాలు ప్రదానం

పురస్కారం ప్రదానం చేస్తున్న మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి

ముషీరాబాద్, మే 13 : అభినందన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో మహిళా దినోత్సవాల్లో భాగంగా మాతృవందనం పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి విచ్చేసి మహిళా ప్రముఖులకు మాదిరాజు వరలక్ష్మి పురస్కారాలు అందజేశారు. అధ్యాత్మికవేత్త సత్యవాణి, డి.కుసుమ, ఎం.సుగుణ, పలువురు మహిళలను సన్మానించారు. సాహితీ వేత్త వోలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన మాదిరాజు విజయానంద కృష్ణ, మధుసూదన్‌రావు, ఇందిరా విజయ్‌కుమార్, ధనుంజన్, కృష్ణకుమారి, లలితారావు, ఈ.భవాని, వసుంధర, శోభ పాల్గొన్నారు.